:: " **సుందరకాండ పఠనం** " - కార్యక్రమ ప్రారంభంలో ... :: (16.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు – గానం : శ్రీమతి పి. సుశీల

**01.** పల్లవి : ముగురు వేల్పులకు మూల మీతడు ।
జగిమీరి నెదుటను సేవించరే ॥ ॥ ముగురు ॥

**02.** చరణం : అంచల పన్నీటి బిందెలందుకొని ఇందరును ।
నించి మజ్జనము దేవునికి జేయగా ।
వంచి సంద్రముమీద వానలు గురిసినట్టు ।
పొంచి యన్నిటాను ఉప్పొంగుచున్నాడు ॥ ॥ ముగురు ॥

**03.** చరణం : పచ్చకప్పురము మేన పలుమారు మెత్తగాను ।
తచ్చి పున్నమ చంద్రుడే తానై వున్నాడు ।
అచ్చపు దట్టుపుణుగు ఆమీద బుయ్యగాను ।
నిచ్చ గల్పకతరువు నీడయై వున్నాడు ॥ ॥ ముగురు ॥

**04.** చరణం : అలమేలుమంగ తోడ అన్నిసొమ్ములు నించగా ।
పలు పంచవన్నెల సంపదయైనాడు ।
యెలమి శ్రీ వేంకటేశుడు ఇన్నిటా బ్రతాపించి ।
కులికి పుణ్యాలకెల్లా గురియైనాడు ॥ ॥ ముగురు ॥

\- - -